www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 33 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 26,ఆదివారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 33 | Rangareddy | Editor : Yela Purushotham | 26,Sunday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మునీరాబాద్‌లో కవిత రాజకీయ గర్జన





**టీఆర్ఎస్ పార్టీ ఆవిష్కరణతో కొత్త సమీకరణాలు**
**అమ్మలా పాలన అందిస్తా కవిత హామీ**
**పంచసూత్రాలతో ప్రజల ముందుకు కొత్త పార్టీ**
**ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

మేడ్చల్, ఏప్రిల్ 25 (నగరనిజం):మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీని అధికారికంగా ప్రకటించారు. వేలాదిమంది కార్యకర్తలు, అనుచరుల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించి రాజకీయాల్లో కొత్త దిశగా అడుగులు వేశారు.

**అమ్మలా పాలన హామీ**

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు "అమ్మలా పాలన" అందిస్తానని ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబ సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

**పంచసూత్రాలపై దృష్టి**

ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి, సామాజిక న్యాయం అనే ఐదు ముఖ్య అంశాలపై తమ పార్టీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమించి, రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చి వాటికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రభుత్వంపై విమర్శలు**

రాష్ట్రంలోని ప్రస్తుత పాలనపై తీవ్ర విమర్శలు చేసిన కవిత, నియంత పాలన కొనసాగుతోందని ఆరోపించారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.

**మూడు పార్టీలపై విమర్శలు**

బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై కూడా విమర్శలు గుప్పించిన కవిత, ఈ మూడు పార్టీల పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని అన్నారు. తెలంగాణకు న్యాయం చేసే ప్రత్యామ్నాయ శక్తిగా టీఆర్ఎస్ ముందుకు వస్తోందని తెలిపారు.

**భారీ సభ కార్యకర్తల ఉత్సాహం**

మునీరాబాద్‌లో జరిగిన ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయి, ప్రాంతంలో సందడి నెలకొంది.

**పార్టీ జెండా ఆవిష్కరణ**

పసుపు, నీలం, ఆకుపచ్చ రంగులతో కూడిన పార్టీ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ రంగులు సమాజంలోని అన్ని వర్గాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు.



## చిన్నపిల్లలను బడికి పంపించాలి మున్సిపల్ అధికారి సంధ్యారాణి



మొయినాబాద్,25 ఎప్రిల్ (నగర నిజం):చిన్నపిల్లలను బడికి పంపించి విద్య విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు చూడాలని మైనా బాద్ మున్సిపల్ అధికారి సంధ్యారాణి అన్నారు శనివారము మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ అంగన్వాడి రెండవ కేంద్రంలో అంగన్వాడి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారి సంధ్యారాణి తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు ఇందుకోసం పిల్లలను బడికి పంపించాలని సూచించారు విద్యావంతులుగా విజ్ఞానవంతులుగా ఎదుగుతారని అన్నారు విద్యతోనే అన్ని అభివృద్ధి చెందుతాయని తెలిపారు తెలియని వాడు వింత పశువు అని సామెత ఉందని దానిని తెలుసుకున్న ప్రతి ఒక్కరు పిల్లలను చదివించక ఉండాలని తెలిపారు అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు పోస్ట్ కారం తో పాటు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో సరిత సుకన్య అంగన్వాడి ఉపాధ్యాయురాలు కవిత ఆశా వర్కర్లు పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎబివిపి 48 గంటల నిరసన దీక్ష విరమణ



హైద్రాబాద్ ఏప్రిల్ 25 (నగరనిజం న్యూస్) ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్న ప్రభుత్వ కుట్రను తిప్పి కొట్టాలనే ఉద్దేశంతో సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పీజీ కాలేజీ లో 48 గంటల నిరసన దీక్ష రెండవరోజు విజయవంతంగా కొనసాగింది.నిరసన దీక్ష తెలియజేస్తున్న విద్యార్థులకు మద్దతు తెలపడానికి ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు డా:చీ జానారెడ్డి రావడం జరిగింది... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 10,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని , ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థులకు ఫీజు నెంబర్స్ మెంట్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 2500 కోట్లు కేటాయిస్తే అనగా బడ్జెట్లో 0.77 శాతం నిధులు కేటాయిస్తే సరిపోతుందని, కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ఆసక్తి కనపడుతూ లేదని , ఇవి విద్యార్థుల బిక్ష కాదు విద్యార్థుల హక్కు. అని ఇప్పటికైనా ప్రభుత్వం ముద్దు నిద్ర వేడి తక్షణం పెండింగ్ లో ఉన్న విద్యార్థుల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యార్థి జీవితాలు మారడం లేదని, గౌరవ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు తగిన రీతిలో ప్రభుత్వం తరఫునుండి తగు రీతులు నివేదిక సమర్పించి ఈ యొక్క ఫీజు రీమార్చ్మెంట్ పథకాన్ని కొనసాగించి తెలంగాణ విద్యార్థి సమాజానికి తగిన న్యాయం చేయాలని కోరారు. సికింద్రాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పీజీ కళాశాలలో చేసిన 48 గంటల నిరసన దీక్షకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ తో కలిసి మద్దతు తెలిపిన అనంతరం దీక్షను విరమింపజేయడం జరిగింది.

## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా తాండ్ర రవీందర్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 ( నగరనిజం ) : బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బీజేపీ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. బీజేపీని పూర్తిస్థాయిలో పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎస్సీల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానన్నారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ నియమ,నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తానన్నారు. నా నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి కొప్పు భాషా, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంతి కిరణ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి, పార్టీ పెద్దలకు తాండ్ర రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా చీమల ముసలయ్య

**భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన సంఘం మూడో రాష్ట్ర మహాసభలో ఎన్నిక**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 ( నగరనిజం ) : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా చీమల ముసలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల్లో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చీమల ముసలయ్య శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ముందుండి పోరాడతానని, రైతుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. రైతుబంధు పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని, రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని కాబట్టి రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అన్నారు. వ్యవసాయ ప్రణాళికను శాస్త్రీయంగా ప్రభుత్వం అమలు జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల విధానాన్ని రూపొందించాలని కోరారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలోని సన్నకారు, చిన్న రైతుల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించి రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. పౌల్ట్రీ రంగంలోని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కౌలు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బీసీ ఉద్యమానికి మద్దతు కూడగడతాం

**జూలై చివరి వారంలో మోడీకి మద్దతుగా చలో ఢిల్లీ..**
**మైసూర్ రాజుతో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ..**
**ముఖ్యఅతిథిగా రావాలని విజ్ఞప్తి..**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్**

మైసూర్ ఏప్రిల్ 25 (నగరనిజంన్యూస్)బీసీ ఉద్యమానికి మద్దతు కూడగడతాం అనిబీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ర్యాగ అరుణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం మైసూర్ యువరాజు పార్లమెంట్ సభ్యులు యధూవర్ కృష్ణ దత్త చమరాజ ను కలిసి చలో ఢిల్లీ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించడం, జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను రెండు సంవత్సరాలుగా నిర్వహించడం, జనగణనలో కుల గణన చేపట్టిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా జూలై చివరి వారంలో ఢిల్లీ పేరిట చలో ఢిల్లీ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని మైసూర్ రాజును ఆహ్వానించినట్లు తెలిపారు. బీసీ ఉద్యమానికి అన్ని రాష్ట్రాల నుంచి మద్దతును కూడా కడతామని బీసీల డిమాండ్లను సాధించి తీరుతామని స్పష్టం చేశారు.



# కవితమ్మనీ స్థాయిని మించిన విమర్శలు చేయొద్దు చిలకమర్రి నరసింహ

**కేసీఆర్,టీఆర్ఎస్ లేకపోతే నీ అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నించిన ఎస్సీ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(నగరనిజం ప్రతినిధి) కల్వకుంట్ల కవిత తన స్థాయిని మించిన విమర్శలు చేయడం తగదని తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత చిలకమర్రి నరసింహ విమర్శించారు. తెలంగాణ ఉద్యమం, టీఆర్ఎస్ పార్టీ గొడుగు.... అన్నింటికీ మించి కేసీఆర్ లేకపోతే నువ్వేంటి నీ బతుకేంటి ఒక్కసారి ఆలోచించుకోవాలని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ పేరుతో రాజకీయ పార్టీని స్థాపించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ స్వాగతించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరైనా పార్టీలు పెట్టుకునే హక్కు ఉందని చెప్పారు. అయితే రాజకీయ పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత తన స్థాయిని మించి కెసిఆర్ పై విమర్శలు చేయడం పట్ల చిలకమర్రి నరసింహ అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం, టిఆర్ఎస్ పార్టీ గొడుగు కేసీఆర్ అండ లేకపోతే కవిత అడ్రస్ ఎక్కడ ఉండేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక ఉద్యమకారులకు దక్కని ఎన్నో పదవులు కవితకు దక్కాయన్న విషయాన్ని కవిత మర్చిపోరాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సైతం పదవులు దక్కలేదని, అలాంటిది కల్వకుంట్ల కవిత కు ఎంపీ, ఎమ్మెల్సీ పదవులు దక్కాయని చిలకమర్రి నరసింహ గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అండతోనే కవితకు ప్రజల్లో పాపులార్టీ దక్కిందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని చేపట్టాక కేసీఆర్ చేపట్టిన 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, ఆ తర్వాత పదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత కేసిఆర్ కు దక్కిందని చిలకమర్రి నరసింహ గుర్తు చేశారు. రాజకీయ స్వార్థంతో సొంత ఇంటికే నిప్పు పెట్టిన చందంగా కల్వకుంట్ల కవిత వ్యవహరిస్తున్నారని నరసింహ విమర్శించారు. కల్వకుంట్ల కవిత ఇప్పటికైనా తన స్థాయిని మర్చిపోయి కేసీఆర్ పై విమర్శలు చేయడం మానుకోవాలని, లేకపోతే గులాబీ కార్యకర్తలు తగిన రీతిలో ఆమెకు బుద్ధి చెబుతారని చిలకమర్రి నరసింహ హెచ్చరించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకై బీఆర్ఎస్వీ పోరుబాట




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 ( నగరనిజం ) : పెండింగులో ఉన్న 8 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 8 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్ ల కోసం పలు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకై బీఆర్ఎస్వీ ఫీజు పోరుబాట చేపట్టిందన్నారు. ఏప్రిల్ 27 సోమవారం అన్ని జిల్లా కలెక్టరేట్ లల్లో ప్రజావాణిలో ఫిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు. 28న మంగళవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి 1 లక్ష పోస్టు కార్డులతో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 29 బుధవారం అన్ని డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలను బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున బీఆర్ఎస్వీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. విద్యార్థులు కూడా సహకరించాలని పి.రాజ్ కుమార్ కోరారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి





కుకునూరు పల్లి మండలం, ఏప్రిల్ ,25,(నగర నిజం): మండల కేంద్రములోని బొబ్బాయి పల్లి ,తిప్పారం, మెధినిపూర్, మాత్ పల్లి ,లకుడారం, దుద్దెడ, పలు గ్రామాలలో ఐకెపి సెంటర్ మరియు పిఎ సిఎస్ సెంటర్ల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు


# మొయినాబాద్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ




మొయినాబాద్, ఏప్రిల్ 25 (నగర నిజం): ఇంటి చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాల బారిన పడకుంటా ఆరోగ్యంగా ఉండవచ్చని మండల వైద్యాధికారి అన్నపూర్ణ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా శనివారం మొయినాబాద్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, మెదడువాపు, బోదకాల వంటి వ్యాధులు దోమల వల్లే వస్తాయని.. ఈ వ్యాధులు ప్రభలకుండా ఇంటిలోపలు, బయటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటిని ఎక్కవ రోజులు నిలువకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రైనే పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచి వెంకట్రెడ్డి, హెల్త్ ఎడ్యూకేటర్ రంగనాయకులమ్మ, హెల్త్ సూపర్వైజర్స్ శోభారాణి, నిర్మల, నాగమణి, స్టాఫ్ నర్స్ మాధవి, ఫార్మసిస్ట్ సరిత, హెల్త్ అసిస్టెంట్ ప్రమీల, ఆశ కార్మికుడు రజిని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు**





రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 25 ( నగరనిజం ) : ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, అన్ని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బిఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి 18 సంవత్సరాల వయసు పైబడిన వారి వివరాలు సేకరించాలని, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ తో పాటు డూప్లికేట్ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని/ సవరించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించాలని ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కే శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సిపియు సౌమ్య, సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి పద్మావతి, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు, విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాన్ని విజయవంతం చేసుకుందాం మండల విశ్వకర్మ అధ్యక్షులు సంతోష్ కుమార్



మొయినాబాద్, ఏప్రిల్ 25 (నగర నిజం): సద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాన్ని భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మొయినాబాద్ మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షులు సంతోష్కుమార్, గౌరవ అధ్యక్షులు వడ్ల నర్సింహ్మాచారి, అవుసుల కృష్ణమాచారిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మొయినాబాద్ మండల కేంద్రంలో జరిగే పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవానికి జరిగే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల వరిధిలోని వలు గ్రామాలలో భక్తులతో కలిసి విజయవంతం చేసేందుకు పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించే పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన పూజా కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని ఈ పూజా కార్యక్రమంలో విశ్వకర్మ మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి అలంపూరి కళావతి మోహనాచారి కుటుంబ సభ్యులతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఈ పూజా కార్యక్రమాలు వేధవండితులు, పూజారులు పాల్గొంటారని భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో**




గజ్వేల్ మండలం, ఏప్రిల్,25,(నగర నిజం): అహ్మదిపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, స్థాపిత దేవత హోమం, ధాన్యది నివాసం, మహన్న వనం, పర్యాగ్ని కరణం, సాయంత్రం 5 గంటలకు శయ్యది వాసం, పుష్యాది వాసం, ఫలాదివాసం, కర్త సంస్కారం, తీర్థ ప్రసాద వితరణ ,కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.26వ తేదీ ఆదివారం ఉదయం 7: 55 గంటలకు మగ నక్షత్ర యుక్త ఉష లగ్నమున విగ్రహ ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట, నేత్రోనిమ్మలనం, పూర్ణాహుతి, బలిప్రధానం, కళ్యాణం,తీర్థ ప్రసాద వితరణ, కార్యక్రమాలు నిర్వహించ జరుగుతుందని తెలిపారు. అలాగే సోమవారం దుర్గమ్మ కొలువు పండుగను నిర్వహించడం జరుగుతుందని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిష్ట మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# పటాన్‌చేరు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన హరీష్ రావు, ఎమ్మెల్యేలు



నగర నిజం సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇటీవల తన కార్యాలయంలో జారిపడి స్వల్ప గాయాలకు గురై ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలిసి గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వారు, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పటాన్‌చేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జిఎంఆర్ త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పాండురంగా రెడ్డి, విజయ్ కుమార్, అంజయ్య, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, అంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం




నగర నిజం ఏప్రిల్ 25 సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా న్యాయమూర్తి సురేపల్లి నంద శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి అనిల్ కుమార్ జుకంటి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భావాని చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భావాని చంద్ర మాట్లాడుతూ, ఈ కొత్త కోర్టులో పటాన్‌చెరు మరియు బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నమోదైన కేసుల విచారణ జరుగుతుందని తెలిపారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి అమిషి జగియన్ ఈ కోర్టుకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయ శాఖ అధికారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రసాయన శాస్త్రంలో ఎం. కిషోర్‌కు డాక్టరేట్ అర్హత



నగర నిజం హైదరాబాద్, ఏప్రిల్ 25:హైదరాబాద్‌లోని గీతం విజ్ఞాన విద్యాలయం, రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి ఎం. కిషోర్ రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు. 'పెరోవ్‌స్కైట్ సౌర కణాల కోసం బెంజో ¥1,2–బి:4,5–బి'రిడైథయోఫేన్ ఆధారిత నూతన రంధ్ర సంశ్లేషణ, లక్షణ నిర్ధారణ, అనువర్తనాలు' అనే అంశంపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శకుడిగా ఉన్న రసాయన శాస్త్ర విభాగ ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.పునరుత్పాదక శక్తి రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పెరోవ్‌స్కైట్ సౌర కణాల కోసం అధునాతన రంధ్ర వాహక పదార్థాల రూపకల్పన, అభివృద్ధిపై ఈ పరిశోధన కేంద్రీకృతమైందని తెలిపారు. నవీనమైన బెంజో డైథయోఫేన్ ఆధారిత సేంద్రియ పదార్థాలను సంశ్లేషించడం ద్వారా సౌర కణాల సామర్థ్యం, స్థిరత్వానికి సంబంధించిన కీలక సవాళ్లను అధిగమించినట్లు పేర్కొన్నారు.కొత్తగా అభివృద్ధి చేసిన రంధ్ర వాహక పదార్థాలు అధిక ఉష్ణ స్థిరత్వం, సమర్థవంతమైన ఆవేశ రవాణా, అనుకూల శక్తి స్థాయిలను ప్రదర్శిస్తున్నాయని ఈ అధ్యయనం నిరూపించిందన్నారు.ముఖ్యంగా,ఈ పదార్థాలతో రూపొందించిన డోపెంట్ రహిత పెరోవ్‌స్కైట్ సౌర కణాలు మెరుగైన స్థిరత్వంతో పాటు 21.14 శాతం వరకు విద్యుత్ మార్పిడి సామర్థ్యాన్ని సాధించాయని వెల్లడించారు.తక్కువ వ్యయంతో అధిక పనితీరు గల సౌర సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో, సుస్థిర ఇంధన పరిష్కారాలకు దోహదపడటంలో ఈ పరిశోధన ప్రాముఖ్యతను చూపిందన్నారు.కిషోర్ డాక్టరేట్ అర్హత సాధించినందుకు గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, నివాస దర్శకుడు డీవీవీఎస్ఆర్ వర్మ, విజ్ఞాన విద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, ఇతర విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# ఓటరు మ్యాపింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ (రెవిన్యూ) టి. వినోద్ కుమార్**




వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 25(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటరు మాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) టి. వినోద్ కుమార్ అధికారులకు ఆదేశించారు.శనివారం నాడు అదనపు కలెక్టర్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి ఓటరు మాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. గ్రామ పాలన అధికారులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి యుద్ధ ప్రాతిపదికన మాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే, కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ మరియు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సాధా బైనామా మరియు భూ భారతి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో విచారణలో ఉన్న అన్ని రకాల సేవలకు సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, ఓటరు మాపింగ్ పనుల పురోగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ పాలన అధికారులతో సమీక్షించారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటరు మాపింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సాహంతో పని చేయాలి: నీలం మధు ముదిరాజ్

.

**సిద్దిపేట క్యాంపు ఆఫీస్ లో కాంగ్రెస్ సన్నాహక సమావేశం..**

**పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం..**




నగర నిజం ఏప్రిల్ 25 రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి, జిల్లాలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో జయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నీలంమధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీల అమలు తీరును క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ, నేడు ఇందిరమ్మ రాజ్యం పేదవాడి ఇంటికి సంక్షేమం అభివృద్ధి జరిగేట్లుగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. రుణమాఫీ మొదలుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలు ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచాయని ఇదే ఉత్సాహంతో ఎన్నికల బరిలోకి దిగాలని ఆయన స్పష్టం చేశారు.ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో మళ్ళీ పార్టీ జెండాను రెపరెపలాడించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన గుర్తు చేశారు.కార్యకర్తలే పార్టీకి అసలైన పట్టుకొమ్మలని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల్లో గెలుపు ద్వారానే గ్రామీణ స్థాయి వరకు అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని, అందుకే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో గ్రూపు విభేదాలకు తావు లేకుండా, అందరూ ఒకే తాటిపై నడవాలని నీలం మధు పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపికలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేసేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలని, మెదక్ పార్లమెంట్ పరిధిలో క్లీన్ స్వీప్ చేయడమే మన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అనంతరం సిద్ధిపేట టౌన్ లోని శ్రీ పెద్దమ్మ దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకోవడం జరిగింది, అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు చెంది శ్రీనివాస్ మరియు ఇబ్రహీం షా గారి నివాసాలలో తేనేటి విందులో పాల్గొన్నాను.. ఈ కార్యక్రమాలలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు భూధం లక్ష్మి, మండల అధ్యక్షులు బిక్షపతి, బ్రహ్మ రామచందర్, కౌన్సిలర్స్ ఎల్లమ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నారాయణ, కలియుద్దీన్, దాస్ అంజన్న, మార్క్ సతీష్ గౌడ్, పెద్దన ఆలయ గౌరవ అధ్యక్షులు చింతమడక రాజయ్య, గుడి చైర్మన్ నాయిని శేఖర్, నిర్వాహకులు గడిల శ్రీనివాస్, సత్య నారాయణ, గుర్రాల శ్రీహరి, చాంది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన 2వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,25,(నగర నిజం): మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో శనివారం గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామానికి చెందిన నవవధువు నేహ వివాహానికి పుస్తె మట్టెలు చీర సారే అందజేశారు.ఈ సందర్భంగా గోలి మమత సంతోష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, స్వామి గౌడ్,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## వాసవి మాత జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రకటించడంపై ఆర్యవైశ్యుల హర్షం




**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్,25,(నగర నిజం): కన్యాకా పరమేశ్వరి వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర అధికారిక వేడుకగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ ఎం సీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ,కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, సిద్ది బిక్షపతి, ఏర్రం శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ద్వారా ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి సముచిత గౌరవం కల్పించారని నాయకులు కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని కులాలకు, వర్గాలకు న్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరికను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.**



# హిందువులంత రాజకీయాల కతీతంగా సంఘటితం కావాలి

**చత్రపతి శివాజీ యువసేన భాగ్యనగర్ అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త శ్రీమాన్ యోగేష్ ప్రభు స్వామీజీ..**






మహేశ్వరం, ఏప్రిల్ 25, (నగరనిజం) :హిందువులందరిని ఐక్యతపరిచేందుకే హిందూ సమ్మేళనాలను నిర్వహించడం జరుగుతుందని చత్రపతి శివాజీ యువసేన భాగ్యనగర్ అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త సంస్కార వికాస్ భాగ్యనగర్ కోఆర్డినేటర్ శ్రీమాన్ యోగేష్ ప్రభు స్వామీజీ పేర్కొన్నారు. శనివారం శివగంగ దేవాలయం వద్ద జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ఆర్ఎస్ఎస్ సంస్థ ఏర్పాటు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువుల ఐక్యతకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నేటి కాలంలో అనేక సవాలను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత ఎంతైనా అవసరం ఉందని ఆయన తెలిపారు హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకితభావం సేవ గుణం వంటి వాటిని వికసింప చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం దేశంలోని భారతీయులను ఏకం చేసేందుకు కృషి చేస్తున్నందుకు గర్విస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సనాతన ధర్మంలో హిందువులు ముఖ్య భూమికను పోషించాలని ఆయన సూచించారు. హిందువులు రాజకీయాలకతీతంగా సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పునరుద్ఘాటించారు. హిందువులలో దేశభక్తి నిర్మాణం కావడానికి అనేక హిందూ సమ్మేళనాలను నిర్వహించాలని సూచించారు. హిందువులలో ఐక్యత లేకపోవడం వలన హిందువులపై రకరకాలుగా దాడులను చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. హిందువులు ఏకతాటిపైకి వచ్చి హిందువుల యొక్క ఖ్యాతిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

# వనపర్తి పట్టణం 22వ వార్డు అంగన్వాడి సెంటర్లో ఈసీసీ డే ప్రోగ్రాం

**పరిశీలించిన వాడు కౌన్సిలర్ అరుణ -మెకానిక్ శ్రీను**



వనపర్తి, జిల్లా నగర నిజం ఏప్రిల్,25 వనపర్తి పట్టణంలోని శనివారం నాడు అంగన్‌వాడీ కేంద్రాలలో, ముఖ్యంగా 22వ వార్డు పరిధిలో, ఈ సి సి డే (బాల్యదశ సంరక్షణ విద్యా దినోత్సవం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు కార్యకలాపాలు: ప్రీ-స్కూల్ విద్య: అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యా బోధన. పోషణ మరియు ఆరోగ్యం: పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం పోషకాహార అవగాహన, టీకాలు, ఆరోగ్య పరీక్షలు. అవగాహన: తల్లిదండ్రులకు పిల్లల సంరక్షణ, విద్యపై అవగాహన కల్పించడం. జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, టీచర్లు మరియు తల్లిదండ్రులు పాల్గొంనారు. ఇట్టి కార్యక్రమాన్ని పరిశీలించిన 22వ వార్డు కౌన్సిలర్ ఏరువా అరుణ మెకానిక్ శ్రీను, అంగన్వాడి సూపర్వైజర్ బాల్లీశ్వరి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# వరల్డ్ మలేరియా డే సందర్భంగా తూప్రాన్‌లో అవగాహన ర్యాలీ

**కీటక జనిత వ్యాధుల నివారణపై ఆరోగ్య శాఖ, మున్సిపల్ సిబ్బంది జాగృతి కార్యక్రమం**




**మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్, ఏప్రిల్ 25, 2026:వరల్డ్ మలేరియా డే సందర్భంగా జాతీయ కీటక జనిత వ్యాధి నివారణ కార్యక్రమం భాగంగా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో డాక్టర్ జ్ఞానేశ్వర్ గారు మరియు వారి కార్యాలయ సిబ్బంది, పీహెచ్సీ మనోహరాబాద్ సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా కె. బాల నర్సయ్య డాక్టర్ తిరుపతి, సూపర్వైజర్ పల్లవి, ఏఎన్ఎం విజయ్ కుమారి (హెల్త్ అసిస్టెంట్), దుర్గా రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.అలాగే తూప్రాన్ సీఎచ్‌సీ సిబ్బంది డాక్టర్ కుమార్ స్వామి, రేడియాలజిస్ట్ కుమార్ మరియు ఇతర సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.ఈ ర్యాలీ ద్వారా మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.**

# అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

## 64 కోట్ల 77 లక్షల రూపాయల వ్యయంతో 597కళ్యాణ లక్ష్మి, 50 షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదోడికి సొంతింటి కల నెరవేరడం తథ్యం**

**ప్రజా సమస్యల పరిష్కారానికకే ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**

**తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు**

**మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**





మెదక్ బ్యూరో: నగర నిజం: 25 ఏప్రిల్ 2026.ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ వెల్దుర్తి రోడ్ లో ఉన్న సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లోకళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రివర్యులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాధికారులతో కలిసిమెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందన్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారికి బిల్లుల సమస్యలపై తొందరలో ప్రత్యేక సమావేశం ద్వారా చర్యలు చేపడతామన్నారు. ప్రజలందరూ సన్న బియ్యంతో భోజనం చేయాలని ఉద్దేశంతో 9,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రైతులకు సన్న వడ్ల పండించిన వారికి 500 రూపాయల బోనస్ మంజూరు చేయడంతో పాటు రైతు రుణమాఫీ పథకం ద్వారా వారికి ఆర్థిక చేయూతన అందిస్తున్నామన్నారు. అలాగే ఆర్టీసీ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కోసం 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నస్త్ర నేపథ్యంలో వారి డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు.ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూతకళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అని అన్నారు ప్రస్తుత రోజుల్లో అమ్మాయిలు బాగా చదువుకుని అన్ని రంగాలు రాణిస్తున్నారని చెప్పారు. ఈ పథకాన్ని నర్సాపూర్ నియోజకవర్గంలో పటిష్టంగా అమలు పరచాలన్నారు.మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రజలకు చేరువ చేయడానికి జిల్లాలో సమర్థవంతంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారుప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టడం, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పాలనాపరంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవిమున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్ , గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి,నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డిసంబంధిత ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోఆర్డినేటర్‌గా రాచమల్ల సిద్దేశ్వర్

**సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సిద్ధేశ్వర్ కృతజ్ఞతలు**

**ప్రస్తుతం రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ అభియాన్ సంఘటన్ తెలంగాణ చైర్మన్ గా ఉన్న సిద్దేశ్వర్**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(నగరనిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నేత రాచమల్ల సిద్దేశ్వర్ ను నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుతం సిద్ధేశ్వర్ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ అభియాన్ సంఘటన్ తెలంగాణ చైర్మన్ గా కొనసాగుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని సిద్ధాంతి గ్రామానికి చెందిన శంషాబాద్ మాజీ సర్పంచ్ రాచమల్ల సిద్దేశ్వర్ ప్రస్తుతం రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ అభియాన్ సంఘటన్ తెలంగాణ చైర్మన్ గా కొనసాగుతున్నారు. అయితే తాజాగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం కు సిద్దేశ్వర్ ను పార్టీ కన్వీనర్ గా నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తనను నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ గా నియమించినందుకు రాచమల్ల సిద్దేశ్వర్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ మేరకు పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు సిద్దేశ్వర్ కృతజ్ఞతలు చెప్పారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో బీఎల్ఏలు, మండలాలు, పట్టణాలు, డివిజన్లోతో పాటు గ్రామాల వారీగా పార్టీ కమిటీల నియామకాల ప్రక్రియను పూర్తి చేయడానికి శాయ శక్తులా కృషి చేస్తానని సిద్దేశ్వర్ ప్రకటించారు. తలపై ఎంతో విశ్వాసముంచి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి పార్టీ కన్వీనర్ గా నియమించినందుకు ఆయన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు చెప్పారు. అధిష్టానం నమ్మకాన్ని ఏమాత్రం మమ్ము చేయకుండా నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో పార్టీ నేతలు కార్యకర్తలను సమన్వయం చేసుకొని కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసిన మహిళా నాయకురాలు రజిత గౌడ్





ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (నగర నిజం) హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు వీరబోయిన రజిత గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల సమస్యలు, పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం. మహిళా విభాగాన్ని మరింత శక్తివంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె పీసీసీ అధ్యక్షుడితో అభిప్రాయాలు పంచుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతూ, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని రజిత తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శిగా బోదాసు మాధవి నియామకం



ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (నగర నిజం) "తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శిగా బోదాసు మాధవి" బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, ఆ పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు కి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి కి ఆమె కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళా సాధికారతకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. సమాజ సేవలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లడంలో తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపడతానని ఆమె స్పష్టం చేశారు.

## వనస్థలిపురంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి







ఎల్బీనగర్, ఏప్రిల్ 25(నగర నిజం) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం చత్రపతి శివాజీ గ్రౌండ్‌లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ఇలాంటి శిక్షణ శిబిరాలు పిల్లలు, యువతకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. క్రీడలు, ఫిట్‌నెస్‌తో పాటు వ్యక్తిత్వ వికాసానికి ఈ క్యాంప్‌లు దోహదపడతాయని తెలిపారు. పిల్లలలో ప్రతిభను వెలికితీయడం, క్రమశిక్షణ, టీమ్‌వర్క్ వంటి విలువలు పెంపొందించడం ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలనుకునే వారికి కూడా ఇవి దారితీస్తాయని అన్నారు. తాను హుడా చైర్మన్‌గా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో ప్లేగ్రౌండ్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని గుర్తు చేశారు. ప్రస్తుతం వనస్థలిపురం, బీఎన్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో పలు మైదానాలు అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఆడుకునే స్థలాలు అవసరమని భావించి ప్లేగ్రౌండ్స్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చామని, భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కోచ్‌లు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ వద్ద బీజేపీ మహిళా ఆక్రోశ్ పాదయాత్ర -- కేంద్ర, రాష్ట్ర నేతల హాజరు







ద

ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (నగర నిజం) హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వేదికగా బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో మహిళా ఆక్రోశ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గంగాపురం, రాజ్యసభ సభ్యుడు డా. కే. లక్ష్మణ్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్లు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా "బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, నేషనల్ కో ఆర్డినేటర్ చాడ అనితా రెడ్డి" మాట్లాడుతూ, మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో వారసత్వ పార్టీల వైఖరి అడ్డంకిగా మారిందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా మహిళల ఆశలను దెబ్బతీశారని ఆమె ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలుపై కట్టుబడి ఉందని, 2029 నాటికి మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించడంపై దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు. తెలంగాణలో మహిళల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. మహిళల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని, రాబోయే రోజుల్లో మహిళలే తగిన నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

## వేసవి వేడిలో ప్రజలకు ఉపశమనం మజ్జిగ పంపిణీ కార్యక్రమం





ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (నగర నిజం) బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జీఓస్ కాలనీ స్వామి వివేకానంద పార్క్ వద్ద వైశాఖ మాసాన్ని పురస్కరించుకుని వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో, కెఎస్ఆర్ ఆంజనేయులు సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, మండే ఎండల్లో ప్రజలకు చల్లదనాన్ని అందించే ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రజల దాహం తీర్చడం ద్వారా 'సేవే మా ధర్మం' అనే భావనను సమాజంలో పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవా స్ఫూర్తిని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, భక్త సమాజం సభ్యులు, యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకున్న శంషాబాద్ వాసులు

**శంషాబాద్ నుండి కరణం హరినాథ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో**

**చారుదాం యాత్రకు బయలుదేరిన బృందం**

**చారుదాం యాత్ర జీవితంలో మర్చిపోలేని అనుభూతిని కల్పిస్తుందన్న హరినాథ్ ముదిరాజ్**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(నగరనిజం ప్రతినిధి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని మధురానగర్ కాలనీకి చెందిన పలువురు యాత్రికుల బృందం చారుదాం యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు ఉత్తర భారత దేశంలో చారిత్రక ఆలయాల బద్రీనాథ్, కేదార్నాథ్ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర భారత దేశం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన చారుదాం యాత్ర హిందువులకు అత్యంత పవిత్రమైన యాత్ర. ఏడాదికి ఒకసారి నిర్వహించే ఈ యాత్రలో పాల్గొని హిందువులు.... కేదార్నాథ్, బద్రీనాథ్ ఆలయాలను దర్శించుకుని తరిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్ 19వ తేదీన చారుదాం యాత్ర మొదలైంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ మధురానగర్ కాలనీకి చెందిన కరణం హరినాథ్ ముదిరాజ్ అలియాస్ కై ఆధ్వర్యంలో పలువురు యాత్రికుల బృందం చారుదాం యాత్రకు బయలుదేరింది. శంషాబాద్ నుండి విమానంలో ఢిల్లీకి బయలుదేరిన వీరు... అక్కడి నుండి రోడ్డు మార్గాన బీమ్ పూల్, సరస్వతి డ్యాం, కేశవ్ ప్రయాగ్, గణేష్ గుహ, వ్యాస్ గుహల మీదుగా బద్రీనాథ్, కేదార్నాథ్ ఆలయాలకు బయలుదేరారు. ఈ మేరకు శనివారం నాడు పవిత్ర పుణ్యక్షేత్రం బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకున్న వీరు.... స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా తాను చారుదాం యాత్ర చేస్తున్నట్లు శంషాబాద్ లోని మధురానగర్ కాలనీ నేత కరణం హరినాద్ ముదిరాజ్ అలియాస్ కై తెలిపారు. ప్రతి ఏటా చారుదాం యాత్రలో పాల్గొంటూ పవిత్ర పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్నాథ్ ఆలయాలను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు హరినాథ్ ముదిరాజ్ అలియాస్ కై పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా ఇలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం జరిగినందుకు సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. బద్రీనాథుడితోపాటు కేదారేశ్వరుడి కృపాకటాక్షాలతో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు కరణం హరినాథ్ ముదిరాజ్ అలియాస్ కై తెలిపారు. హిందూ సోదరులంతా జీవితంలో ఒక్కసారైనా చారుదాం యాత్ర చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరామ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పుష్పనీలా గౌడ్



ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (నగర నిజం) తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరామ్ కి టీజేఎస్ పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలా గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ సేవలు విశేషమని, ఆయన ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తారని పేర్కొన్నారు. మండలిలో కూడా ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆయన అనుభవం, నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆమె తెలిపారు.

నగరనిజం

18 శనివారం,ఏప్రిల్,2026

# ఓటరు జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి: కలెక్టర్ నారాయణ రెడ్డి



రంగారెడ్డి, ఏప్రిల్ 25 (నగర నిజశీ) ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఇంటికి వెళ్లి 18 సంవత్సరాలు పైబడిన అర్హుల వివరాలను సేకరించాలని, డూప్లికేట్ ఓటర్లు, మరణించిన వారి వివరాలను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగింపు, సవరణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణపై ప్రజల్లో అవగాహన పెంచుతూ చైతన్యం కల్పించాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సీపీయం సౌమ్య, సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి, పద్మావతి, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027 స్వీయ గణన కార్యక్రమానికి శ్రీకారం - ప్రజలు చురుకుగా పాల్గొనాలి



రంగారెడ్డి, ఏప్రిల్ 25 (నగర నిజం) భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ జనరల్ ఉ సెన్సస్ కమిషనర్ కార్యాలయం ( ఓఆర్ జిఐ) ద్వారా జనగణన--2027లో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వినూత్న విధానంలో పౌరులు తమ జనగణన వివరాలను ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడింది. ఈ విధానం ద్వారా గణనలో ఖచ్చితత్వం పెరగడంతో పాటు మానవీయ తప్పిదాలు తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. స్వీయ గణన సౌకర్యం ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. గ్రామ సచివాలయాలు, వార్డు కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, డిజిటల్ పరిజ్ఞానం లేని వారికి సహాయం అందించేందుకు సిబ్బందిని నియమించారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలు, పత్రికలు, టెలివిజన్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు..జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రతి కుటుంబం స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కోరారు. సరైన సమాచారం ప్రభుత్వానికి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజల్లో అవగాహన పెంచి గరిష్ఠ స్థాయిలో పాల్గొనడం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**స్వీయ గణన ఎలా చేసుకోవాలి?**

**అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి**
(https://se.census.gov.in)

**మొబైల్ నంబర్, ఈమెయిల్‌తో రిజిస్ట్రేషన్ చేసి ఓటిపి ద్వారా ధృవీకరణ పూర్తి చేయాలి**

**యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వాలి**

**కుటుంబ వివరాలు, ఇంటి సౌకర్యాలు నమోదు చేయాలి**

**ప్రతి సభ్యుడి వ్యక్తిగత వివరాలు నమోదు చేయాలి**

**వివరాలను చెక్ చేసి సబ్మిట్ చేయాలి**

**వచ్చిన రిఫరెన్స్ నంబర్‌ను సేవ్ చేసుకోవాలి**

**సూచనలు:**

**తప్పు సమాచారం ఇవ్వకూడదు**

**సురక్షిత నెట్‌వర్క్ ఉపయోగించాలి**

**ఒకసారి సబ్మిట్ చేసిన తర్వాత మార్పులు కష్టమవుతాయి**

**జిల్లా పరిపాలన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులో స్వీయ గణన పూర్తి చేయాలని కోరుతోంది.**

# హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ ఐక్యతతోనే దేశ బలం: నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (నగర నిజం) ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని దీపావళి నగర్ మార్వెల్స్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హయత్‌నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం ఉంటేనే దేశం మరింత బలంగా ఎదుగుతుందని తెలిపారు. యువతలో సాంస్కృతిక విలువలు పెంపొందించడం, సంప్రదాయాలను కాపాడుకోవడం అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సద్గురు నగర్‌లో అభివృద్ధి పనుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ ఆదేశాలు





ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (నగర నిజం) వనస్థలిపురం డివిజన్‌లో తాజా మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి సద్గురు నగర్ కాలనీలో శ్రీ శివ సాయి దేవాలయం సమీపంలో కొత్తగా చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ, పైపులైన్ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, జీహెచ్ఎంసీ అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులను వేగవంతం చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సద్గురు నగర్ కాలనీలో ఇంకా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరుతూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, కర్మాన్ ఘాట్ దేవాలయ డైరెక్టర్ కవిత, హరీందర్ రెడ్డి తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎంకే కేటరర్స్, శ్రీ ప్రియ కర్రీస్ అండ్ మీల్స్ లో రుచికరమైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్






నాగోల్/ నగర నిజం : నాగోల్ సాయి నగర్ రోడ్ నెంబర్ 4లో ప్రొప్రైటర్ కోటయ్య గౌడ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎంకే కేటరర్స్, శ్రీ ప్రియ కర్రీస్ అండ్ మీల్స్ లో రుచికరమైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ కోటయ్య గౌడ్ మాట్లాడుతూ మా వద్ద వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీస్, తిన్నంత భోజనం మీల్స్, బగారా రైస్, చపాతీలు ఎంతో రుచికరంగా హైజానిక్ గా అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. అట్లాగే తాము కేటరింగ్ కూడా చేస్తామని అన్నారు. వివిధ దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వస్తారంటే మా రుచి ఏ విధంగా ఉంటుందనేది ఊహించాలని పేర్కొన్నారు. ఒక్కసారి ఇక్కడికి వస్తే మళ్లీ మళ్లీ వస్తారని ఒక ఇంటి ఫుడ్డు తిన్నట్టే ఉంటుందని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేయండి మా రుచులను ఆస్వాదించండి అని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 7799002259 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఫుడ్ చాలా టేస్టీగా ఉంటుందని ఇంట్లో తయారు చేసిన విధంగా హోమ్లీ ఫుడ్ లాగా ఉంటుందని, మేము రోజు వస్తామని మీరు కూడా రండి తప్పకుండా ఇక్కడ రుచులు నచ్చుతారని అక్కడికి వస్తున్న రెగ్యులర్ కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# నాగోల్ బండ్లగూడ, ఆనంద్ నగర్, శ్రీ ఇంద్రప్రస్థ కాలనీ లోని మై చోట స్కూల్ ఫర్ సేల్




నాగోల్/ నగర నిజం : నాగోల్ బండ్లగూడ, ఆనంద్ నగర్, శ్రీ ఇంద్రప్రస్థ కాలనీ రోడ్ నెంబర్ 5 వికే ప్రైడ్ అపార్ట్మెంట్స్ ఎదురుగా గల లైన్ కేత్రిష్ ల్యాండ్ అపార్ట్మెంట్ వెళ్లే దారిలోని మానస నిలయం లో ఉన్న మై చోట ప్లే స్కూల్ సేల్ కి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ చాలా పేరుగల బ్రాండెడ్ మై చోటా స్కూల్ సేల్ కి సిద్ధంగా ఉంది. ఇది దేశవ్యాప్తంగా చాలా బ్రాంచ్ లు ఉన్నాయి. అలాగే తెలంగాణలో కూడా చాలా బ్రాంచ్ లు ఉన్నాయి. అయితే ఇక్కడ ఫర్నిచర్, కబోర్డ్స్, ఛార్ట్స్, టేబుల్స్, స్కూల్ యూనిఫామ్, ప్లే స్కూల్ కి సంబంధించిన అన్ని టాయ్స్, అన్ని రకాల ఐటమ్స్ ఉన్నది ఉన్నట్లు మంచి రీజనబుల్ రేట్ లో నెగోషియబెల్ గా ఫ్రాంచైజీ సేల్ చేస్తున్నామని అన్నారు. ఇక్కడ విస్తారమైన మైదానం ఉందని ఇక్కడ పిల్లలు డాన్స్, ఇతర కార్యక్రమాలు చేసుకోవచ్చని అన్నారు. అయితే ఈ స్కూల్ బిల్డింగ్ రెంట్ కు ఉంది. కావాలి అంటే ఓనర్ తో మాట్లాడండి అని పేర్కొన్నారు. ఒక్కసారి 9676206111 ఈ నెంబర్ కి సంప్రదించండి తప్పకుండా ఈ స్కూల్ నచ్చుతుంది. అది మా గ్యారెంటీ అని తెలియజేశారు.

# సికింద్రాబాద్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ







సికింద్రాబాద్, 25 ఏప్రిల్ 2026 (నగర నిజం) : పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ ఉప సభాపతి తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మున్సిపల్ విభాగాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం మధురానగర్ కాలనీ సమాజ భవనంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను చేర్చగలిగామని, అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలిగేలా పనిచేశామని చెప్పారు. ఓట్లు, ఎన్నికలు, రాజకీయాలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ ప్రజలతో అనుబంధం కొనసాగిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్, మారేడుపల్లి తహసీల్దార్ అస్మతుల్లా ఖాన్, మాజీ కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసూరి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతలు, అధికారులు పాల్గొన్నారు.ముషీరాబాద్ మండలానికి చెందిన 177 మంది, మారేడుపల్లి మండలానికి చెందిన 66 మంది లబ్ధిదారులకు మొత్తం 243 చెక్కులు పంపిణీ చేశారు. వీటి విలువ సుమారు రూ.2.43 కోట్లు.